'గ్రీవెన్స్' వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

వరంగల్: గ్రీవెన్స్‌లో వినతులకు సత్వర పరిష్కారం చూపాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 29వ డివిజన్‌లో కూలిన మోక్షారామం హిందూ శ్మశానవాటిక ప్రహరీ నిర్మించాలని, రామన్నపేటలోని దళిత శ్మశాన వాటికలో కనీస వసతులు కల్పించాలని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సదాంత్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రఘునాథ్‌కాలనీ, ఓస్ నగర్‌లోని ఇంటి నంబర్ హోల్డర్ పేర ఇచ్చారని, యజమాని పేరు ఇంటి పన్ను రశీదులు ఇవ్వాలని సీపీఎం నాయకులు సింగారపు బాబు కమిషనర్‌ను కోరారు. 15వ డివిజన్ గొర్రెకుంటలోని సుప్రియ కోల్డ్‌స్టోరేజ్‌లో కమర్షియల్ నల్లా కనెక్షన్ కోసం 2024లో దరఖాస్తు చేసుకున్నా వెరిఫికేషన్‌కు రాలేదని కోల్డ్ స్టోరేజ్ యజమాని బత్తిని మోహన్‌రావు ఫిర్యాదు చేశారు. 50వ డివిజన్ పరిధిలో కుక్కల బెడద పరిష్కరించాలని స్థానికుడు శ్రీనివాస్‌రెడ్డి విన్నవించారు. 64వ డివిజన్ పరిధి గ్రీన్‌హిల్స్ అపార్ట్‌మెంట్ నుంచి వ్యర్థ్యాలు, చెత్త రోడ్లు, అపార్ట్‌మెంట్ పక్కన పడేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. 8వ డివిజన్ ఎనుగులగడ్డలో కుంభం సత్యనారాయణరెడ్డి మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ లక్ష్మికుమారి ఫిర్యాదు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో శ్రద్ధ పెట్టాలని అన్నారు.

బహిరంగ ప్రకటన
డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మరియు సూచనల మేరకు ఈ పత్రికా ప్రకటన జారీ చేయబడినది. తెలంగాణ అంతటా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ సామాగ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ అయిన డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అంతర్గత ఆడిట్‌లో స్టాక్ కౌంట్స్‌లో కవర్ చేయబడని వ్యత్యాసాలు మరియు ఒకే వ్యక్తికి చెందిన అనధికృత ఆర్థిక లావాదేవీలు కనుగొనబడినందున ఈ స్టేట్‌మెంట్ జారీ చేసినది.

జరిగిన అక్రమ లావాదేవీలకు సదరు వ్యక్తి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. కంపెనీతో పరిష్కారాలు రాజీకి ఏకీభవించారు. ఈ యొక్క పరిణామం కంపెనీ సమగ్రతకు, విలువలకు చిహ్నం కాదు.

డిబిల్ పారదర్శకత, చిత్తశుద్ధి మరియు మోసం కొరకు జీరో-టాలరెన్స్ పాలసీకి కట్టుబడి ఉంటుంది. సదరు కంపెనీ ఉద్యోగులు మరియు వినియోగదారుల మధ్య అనధికృత లావాదేవీలకు ఎలాంటి బాధ్యత వహించదు, దీనికి వారే బాధ్యులు. ఈ విషయం కంపెనీ పేరు ప్రతిష్టలు మరియు కార్యకలాపాలను ప్రభావితం చేయదు మరియు డిబిల్ నైతిక వ్యాపార పద్ధతులు మరియు క్రమబద్ధం చేసే నిబద్ధతను కొనసాగిస్తుంది.

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
సి.వి.రావంత్, అడ్వకేట్
అల్లాడి లా చాంబర్స్
215, లేన్ నెం. 6, ఎమ్మెల్యే కాలనీ,
బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500 034, **9646916666.**

ప్రజావాణికి 85 అర్జీలు

ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ సత్యశారద

పింఛన్ రావడం లేదని చెబుతున్న నెక్కొండకు చెందిన నర్సయ్య

పింఛన్ పున రుద్ధరించాలని వచ్చిన బాధితుడు

ఖిలావరంగల్, మార్చి 24: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 85 ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూశాఖకు చెందినవి అధికంగా 20, ఇతరాలు 14 ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్ సత్యశారద ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నెక్కొండ మండలం దీక్షకుంటకు చెందిన నర్సయ్య, కనకలక్ష్మి ఆసరా పింఛన్లు రావడం లేదని, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నెక్కొండ పత్తిపాకకు చెందిన చరణ్ తేజ్ దివ్యాంగుల పింఛన్ గత ఏడాది జూన్ నుంచి నిలిచిపోయిందని, మళ్లీ పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ పరిధిలోని 26 రైస్‌మిల్లుల్లో 23 ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, వారికి సీఎంఆర్ నిలిపి వేసి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ వర్ధన్నపేటకు చెందిన ఈరెళ్లి శ్రీనివాస్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా కోర్ (వికలాంగుల) కమిటీని రద్దు చేయాలని రావుల వెంకరెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డీడబ్ల్యూవో డబ్బులు తీసుకొని ఒకే ప్రాంతానికి చెందిన ఆరుగురిని నియమించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వికలాంగుల కోర్ కమిటీకి కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల్లో పెండింగ్‌లో ఉన్నవి పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. మంగళవారం నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ ఏడాది నేటి వరకు ప్రజావాణిలో 974 దరఖాస్తులు రాగా ఇందులో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందన్నారు. పరిష్కరించడం వీలుకానివి దరఖాస్తుదారులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డీఆర్డీవో పీడీ కౌసల్యాదేవి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

అజంజాహి మిల్లు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, మార్చి 24: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అజంజాహి మిల్లు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం ఆయా కార్మికులకు పట్టాలని ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ పనిచేస్తామని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే, మంత్రి సురేఖ ముఖం చాటేశారన్నారు. అజంజాహి మిల్లు భవనం కార్మికులకే దక్కేలా చర్యలు తీసుకోవాలని లేకుంటే, మేడే రోజు నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సీఎం ఇవ్వకుంటే మూడేళ్ల తర్వాత కార్మికులకు మిగిలిన భూమిని సమానంగా పంచి ఇస్తామన్నారు. నాలుగు నెలల క్రితం వరకు కార్మిక భవనం ఉందని, మున్సిపాలిటీలో అనుమతితోపాటు రిజిస్ట్రేషన్ ఉందన్నారు. అలాంటి భవనాన్ని రాత్రికి రాత్రే కూల్చిన తర్వాత మంత్రి సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు కొబ్బరికాయకొట్టారని విమర్శించారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

దారం వికాస్ (ఫైల్)

నర్సంపేట, మార్చి 24: రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతిచెందిన ఘటన మండలంలోని రాజుపేట శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా చిల్పూరుకు చెందిన చెందిన దారం సత్యనారాయణ కుమారుడు దారం వికాస్(22) నర్సంపేట మండలం ముగ్గుంపురం శివారు జయముఖి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్‌డీ) తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. నర్సంపేట పట్టణంలోని రూంలో ఉంటూ కళాశాలకు వెళ్తున్నాడు. సోమవారం ఉదయం స్నేహితులతో కలిసి మూడు బైకులపై నర్సంపేట నుంచి ఖానాపురం మండలం పాకాలకు వెళ్లారు. అక్కడ రోజంతా గడిపి తిరిగి నర్సంపేటకు వస్తుండగా మార్గమధ్యలో మండలంలోని రాజుపేట శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కాల్వలో పడింది. బైక్‌పై ఉన్న వికాస్ తలకు బలమైన గాయమైంది. స్థానికులు గమనించి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఎస్సై గూడ అరుణ్‌కుమార్ చేరుకొని విచారణ చేపట్టారు.

చింతచెట్టు పైనుంచి పడి ఒకరి మృతి

వర్ధన్నపేట, మార్చి 24: చింతచెట్టు పైనుంచి జారి పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని ఇల్లందలో సోమవారం జరిగింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి నీలగిరిస్వామితండాకు చెందిన నేతావత్ నిమ్మానాయక్(42) తోటి కూలీలతో ఇల్లందలో చింతచెట్టు ఎక్కి చింతకాయలు దులుపుతున్నాడు. ఈక్రమంలోనే అతడి కాలు జారి కింద పడిడ్డాడు. చెట్టు కింద ఉన్న రాయికి తల బలంగా తాకడంతో తీవ్రంగా రక్త స్రావమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కొద్ది సేపటి తర్వాత అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇవ్వగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు బందువులు తెలిపారు.

అరాచక కాంగ్రెస్ ప్రభుత్వ తీరు మారాలి

ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఇఫ్తార్‌విందుకు ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, మార్చి 24: రాష్ట్రంలోని అరాచక ప్రభుత్వ పనితీరు అల్లాదయతో మారాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మసీద్-ఏ-నూర్‌లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ముస్లింలకు ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలతో కలిసి అల్లాకు ప్రత్యేక ప్రార్థులు చేశారు. మత గురువులు మహ్మద్ ఆసీఫ్, మహ్మద్ జావేద్‌అలీ, మహ్మద్ నియాజ్‌లకు ఖర్జురాలు తినిపించి ఉపవాస దీక్షలు విరమింపజేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బతుకమ్మ చీరలతోపాటు రంజాన్ తోఫా బంద్ చేసిందని మండిపడ్డారు. మసీద్-ఏ-నూర్, మసీద్-ఏ-ఆలంగీర్ సదర్‌సాహెబ్‌లు మహ్మద్ హుస్సేన్, మహ్మద్ అమ్జద్ ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, భూక్యా సురేందర్ రాథోడ్‌నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, గారె నర్సయ్య, మహ్మద్ నయీం, అక్బర్, అస్గర్‌అలీ, చాంద్‌పాషా, రఫీక్, ఫిరోజ్, యాకూబ్‌పాషా, షకీల్, రియాజుద్దీన్, ఖాజాపాషా, అఫ్రోజ్, ఇక్బాల్, రజాక్‌పాషా పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

రాయపర్తి, మార్చి 24: రాష్ట్రంలోని పదిహేను నెలల కాంగ్రెస్ పరిపాలనలో వైఫల్యాలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఓ వ్యవసాయ క్షేత్రంలో మండల కేంద్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను నయవంచనకు గురిచేస్తోందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనలో కరెంట్ కోతలు, సాగు జలాల కొరతతో రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్లు పెంచలేదని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, గారె నర్సయ్య, పూస మధు, లేతాకుల రంగారెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, భూక్యా సురేందర్ రాథోడ్‌నాయక్, అయిత రాంచందర్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్, గుడ్ల గుర్నాథం, సంతోష్‌గౌడ్, సతీష్‌యాదవ్, సింహాద్రి, మధు, రవి, జీవన్, యాదగిరి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. కొత్త రాయపర్తికి చెందిన బొమ్మెర సతీష్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, సతీష్‌గౌడ్ భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోగా అనాథగా మారిన తొమ్మిదేళ్ల ఏకైక కుమార్తె బొమ్మెర సాయిప్రియకు తన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో రూ.10వేల నగదు చొప్పున అందజేశారు. కొండూరుకు చెందిన అంగడి పోషయ్య, తెట్టెకుంటతండాకు చెందిన బానోత్ బేస్యా, బానోత్ బద్రీ, తిర్మలాయపల్లికి చెందిన తిరుపతి ఎల్లమ్మ పలు కారణాలతో మృతిచెందగా ఆయా కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, వంట నూనె, నిత్యావసర వస్తువులు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:**9908432153 & 7288826032.**
NTW-6572

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

CHANGE OF NAME
★I, **PULLURU VENKATESHWARLU** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU VENKATESHWARLU to **PULLURI VENKATESHWARLU** (New Name) **S/o PULLURU RAMAIAH** for all Purposes.
NTW-000

WANTED
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

CHANGE OF NAME
★I, **PULLURU SWETHA** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU SWETHA to **PULLURI SWETHA** (New Name) **W/o PULLURI VENKATESHWARLU** for all Purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నర్సంపేటలోనే అత్యధిక ఎఫ్‌పీవోలు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 24: బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే అత్యధిక ఎఫ్‌పీవో (రైతు ఉత్పత్తి సంఘం)లు నర్సంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లోని రంగశాయిపేటలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులకు లబ్ధి జరిగేలా గొప్ప సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేయగా ఎంతో కృషి చేస్తున్నాయని తెలిపారు. వరంగల్ జిల్లాలో 57ఎఫ్‌పీవోల్లో 18,500మంది రైతులు సభ్యులుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని వివరించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వ సహకారం లేక కొన్ని సంఘాలు స్థిరత్వం పొందలేకపోయాయని తెలిపారు. ఎఫ్‌పీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్వకేట్ వెంకన్న జాదవ్‌కు ఘన సన్మానం

వెంకన్న జాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నెక్కొండ, మార్చి 24: ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన నెక్కొండ మండలానికి చెందిన మాలోత్ వెంకన్న జాదవ్‌ను బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి, బీఆర్ఎస్ నాయకులు వాగ్యానాయక్ శాలువా కప్పి సత్కరించారు. పసునూటి లక్ష్మీనారాయణ, బాదావత్ రెడ్యానాయక్, శ్రీను నాయక్, లింగ్యానాయక్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కరీమాబాద్, మార్చి 24: ఎంజీఎం ఆస్పత్రి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆర్ఎంఓలు అంబి శ్రీనివాస్, శశికుమార్ తెలిపారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఐఎన్‌టీయూసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్, ఎంజీఎం ఆస్పత్రి బ్రాంచి నాయకులు ప్రీతి సజని, సాల్మ, నార్లవేణు, సుజాత, సరళారాణి, కొడిపాక కార్తీక్, సంజీత, రజని, అనీస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొలన్‌పల్లికి ఆర్టీసీ బస్సు ప్రారంభం

రాయపర్తి, మార్చి 24: తొర్రూరు నుంచి రాయపర్తి మండలం కొలన్‌పల్లికి ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ తిరుమల మాధభూషణ కృష్ణమాచార్యులు సోమవారం ప్రారంభించారు. ఈ బస్సు తొర్రూరు నుంచి మండలంలోని కిష్టాపురం క్రాస్‌రోడ్డు, పన్యానాయక్‌తండా, కిష్టాపురం, వాంకుడోత్ తండా, పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్‌లు, కాట్రపల్లి, బురహాన్‌పల్లి, జయరాం తండా(కే)ల మీదుగా కొలన్‌పల్లికి, తిరిగి కొలన్‌పల్లి నుంచి మండలంలోని ఆరెగూడెం, కేశవాపురం నుంచి జఫర్‌గఢ్, వర్ధన్నపేట మీదుగా వరంగల్‌కు చేరుకుని, తిరుగు ప్రయాణంలో ఇదేమార్గంలో తొర్రూరుకు వెళ్తుందని వివరించారు.

కళాకారులకు ఉగాది పురస్కారాల ప్రదానం

పోచమ్మమైదాన్, మార్చి 24: వరంగల్ జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. హనుమకొండ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఉగాది పురస్కారాలు, కళలజాతర కార్యక్రమం జడల శివ, హరిత ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. సామాజిక సేవకురాలు అనితారెడ్డి, ఉన్నత విద్యావంతురాలు ఝాన్సీ, అమ్మా-నాన్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. నాట్యగురు దేవులపల్లి శ్రీవిద్య, సింగర్ కీబోర్డు ప్లేయర్ రాజు, తబల రేణకుంట్ల అనిల్, మిమిక్రీ పారిపెల్లి శ్రవణ్‌కు ఉగాది పురస్కారాలను అందజేశారు.

స్టడీటూర్‌కు వెళ్లిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

నర్సంపేట, మార్చి 24: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సోమవారం ప్రత్యేక బస్సులో స్టడీ టూరుకు వెళ్లింది. మార్కెటింగ్ విధి విధానాలు తెలుసుకునేందుకు, మార్కెట్ అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై స్టడీ చేయనున్నారు. మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మామిడికాయలతో వచ్చిన వాహనాలు

మామిడిపండ్ల మార్కెట్ కళ కళ

కాశీబుగ్గ, మార్చి 24: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు అనుసంధానంగా ముసలమ్మకుంట గోదాంల సమీపంలో ఇటీవల ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ కళకళలాడుతోంది. ఈ సీజన్‌లో అత్యధికంగా సోమవారం 21 వాహనాల్లో 16 టన్నుల మామిడికాయలు మార్కెట్‌కు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా టన్నుకు రూ.లక్ష, మధ్య రకం మామిడికి రూ.67వేలు ధరలు పలికాయి. ఇటీవల కురిసిన వర్షానికి చెట్టు నుంచి రాలి దెబ్బలు తిన్న మామిడి పిందెలకు కనిష్టంగా టన్నుకు రూ.20వేలు పలికింది.

మినీజాతరలో తప్పిపోయి.. శవమై కనిపించాడు

సారంగం(ఫైల్)

తాడ్వాయి, మార్చి 24 : గత ఫిబ్రవరిలో జరిగిన మేడారం సమ్మక్క - సారలమ్మ మినీ జాతరకు వచ్చిన జబ్బ సారంగం తప్పిపోగా అతడి మృతదేహం సోమవారం లభ్యమైంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన అతడు కుటుంబంతో మినీ జాతరకు వచ్చి, ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. జాతర పరిసరాల్లో వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, సోమవారం సుడిగాలికి ధ్వంసమైన అటవీ ప్రాంతం సమీపంలో అతడి మృతదేహం ఉందన్న సమాచారం మేరకు ఎస్సై ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మిస్సింగ్ కేసులు ఫిర్యాదు చేసిన వారిని పిలిపించగా దుస్తుల ఆధారంగా అది సారంగం మృతదేహమేనని కుటుంబ సభ్యులు గుర్తించారు. సగం కుళ్లిపోయి ఉండడంతో వైద్యులతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

మృతిచెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి

ఖిలావరంగల్, మార్చి 24: ఖిలావరంగల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్ష్మణ్‌కు చెందిన 500 గొర్రెలు మృతిచెందాయి. సోమవారం అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాధితుడిని పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధితుడికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు గడల రమేశ్, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, గిరబోయిన రాజన్న, జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్‌యాదవ్, బొల్లబోయిన కిషోర్, దేనబోయిన రవియాదవ్, మారబోయిన సమ్మయ్య, దొంగల చెన్నమల్లు పాల్గొన్నారు.

కోటలో గుప్త నిధుల తవ్వకాలు

ఖిలావరంగల్, మార్చి 24: గుప్త నిధుల కోసం ఓ ఇంట్లో తవ్వకాలు చేపట్టారు. అర్ధరాత్రులు పూజలు, తవ్వుతున్న శబ్దాలు రావడంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చేరుకొని క్షుద్రపూజలు చేస్తున్న మాంత్రికులతోపాటు ఇంటి యజమానులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి ఖిలావరంగల్ తూర్పు కోటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుకోటకు చెందిన పండ్ల వ్యాపారి జీ శ్రీనివాస్ తన ఇంట్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. వారం రోజులుగా తవ్వుతూ సొరంగం చేశారు. రాత్రులు క్షుద్రోపాసకులు పూజలు చేస్తుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పూజల సమయంలో సుగంధ ద్రవ్యాల వాసనలు రావడంతో అనుమానం వచ్చిన స్థానికులు సునీత, లక్ష్మి, కవిత, దేవేంద్ర, అనిత మిల్స్‌కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకోవడంతో కొందరు పారిపోగా, ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

దేశాయిపేటలో పేరిణి నృత్య విశారద పరీక్షలు

పోచమ్మమైదాన్, మార్చి 24: తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, నటరాజ